

# చివరకు మిగిలేవి జ్ఞాపకాలు

సి. పుల్లారావు

అనూరాధపై నా మనసెందుకింత కేంద్రీకృతమైందంటే నాకు జవాబు తెలీదు. యౌవన ప్రాయంలో యువతీ యువకులు ఎందుకు ప్రేమిస్తా రో, ఎదురెదురుగా కూర్చుని ప్రేమ కబుర్లు చెప్పుకుంటూ తనివితీర ఒకరి కొకరు చూసుకుంటూ ఆనందిస్తారంటే ఎవరేం చెప్పగల్గుతారు. అదేకదా ప్రేమ రహస్యం. నన్ను గురించి ఏక్షణంలోనైనా ఆలోచిస్తుందో లేదో కాని అనూరాధ రూపం మాత్రం నా హృదయఫలకంపై రంగులు దిద్దుకుని అందంగా వుంది. ఆనాటి ఆమె కనురెప్పల మాటున దోబూచులాడిన స్నిగ్ధత్వం నా కన్నుల ముందు నుంచి తొలగిపోలేదు. మృదువైన ఆమె అధరాల వెనుకనుంచి వచ్చే ఆమె కోయిల స్వరం నా చెవుల్లో మిగిలిపోయింది. సునిశితమైన ఆమె బుద్ధిమంత తనం నా మనస్సులో గ్రుచ్చుకు పోయింది.

అనూరాధ నేను హైస్కూలులో సహాపాఠకులం. వ్యాపార్థం అనూరాధ వాళ్ళు మా వూరు రావటం తటస్థించింది. మా ఇంట్లోనే ఒక భాగం అద్దెకు తీసుకోవటం జరిగింది. ఒక్కతే కూతురవటం వలన అతి గారాబంగా పెరిగింది. అయినా చదువులో దిట్టగా, అత్యంత సూక్ష్మబుద్ధిగల విద్యార్థినిగా మాట చతురతల జాబితాగా మాష్టర్ల ఆదరణకు పాత్రమయింది.

నేను మూడవఫారంలో అప్పుడే ఆమె కూడా స్కూల్లో చేరింది.

నన్ను స్వయంగా నా మిత్రులు పిరికివాణ్ణని, మందకొడనని పరిహాసం చేస్తుండేవారు. ఏదో ఎడతెగని ఆలోచనలు తేనెటీగల గుంపులా నా మనస్సులో తిరుగాడుతుండేవి ఆ వయస్సులోనే. బడి వదిలిన తర్వాత పిల్లలతో ఆడుకోటానికి వెళ్ళక కాలువగట్టునవద్ద సరివితోపులో కూర్చుని అస్తమయ సూర్యుని అందాలు చూస్తూనో లేక కాలువ ఒడ్డున గాలిలోకి ఎగిరిపోతూ ఆనందంతో ఈలవేసే పిల్లలను చూస్తూనో, విసురుగానో కాలం గడిపేవాణ్ణి.

అటువంటి నేను అనూరాధ చెలిమికి లోబడి పోయాను. ఆ స్నేహంతో ఎన్నో సాయం సమయాలు కాలం తెలియని గడియలు మా డాబామీదికి వెళ్ళి కబుర్లు చెప్పుకుంటూ, ఆమె చెప్పే మాటలు వింటూ గడపటం నేర్చాను.

క్లాసులో మాష్టర్లు చెప్పినవి నాకు సరిగా అర్థం కానివి ఇంటివద్ద చెప్తుండేది. ఆమె బోధనలో నాకెంతో విపులంగా తెలిసేది. ఎన్నిసార్లు చెప్పినా అర్థంకాక పోతే 'నీది మట్టిబుర్రభానూ. ఇంత చిన్న విషయాన్ని అర్థం చేసుకోలేకపోతే నీవెలా ప్యాసవు తావు. ఏం లాభం లేదు' అని తిరస్కరించేది.

విశాలమైన ఎప్పుడూ కాటుక దిద్దుకునే ఆమె స్నేహపూరిత నయనాల్లోకి చూస్తూ, 'అనూ, నీవు మన రామనాథం మాష్టారికంటే, ఇంక మిగిలిన వాళ్ళందరికన్నా బాగా చెప్తావు. నీవు టీచర్‌ జాబ్‌ చదువుకొనగల్గిన దానవు. నీ తెలివితేటలు నాకు రావాలంటే, నిన్నందుకోవాలంటే ఎన్నో ఏండ్లు కన్నవడి తపస్సు చేయాలి' అంటూ నవ్వేవాణ్ణి.

నన్ను 'భానూ' అని పిలుస్తుంటే ఎంతో ఆత్మీయతను లోనైనట్లు ఆనందం కల్గేది. నాపై ఏదో అధికారం ఆమెకున్నట్లు ఆ పిలుపు ధ్వనించేది. 'అనూ' అనిపిలిచి నా స్వంతమైనట్లు మధురిమతో ఫీలయ్యేవాణ్ణి.

'అదేమిటి భానూ' అంటుంటే మాటలు మాట్లాడుతావు. నిన్ను నీవు తక్కువ చేసుకుంటే నీ వాదను అలాగే పెరిగి నిరాశావాదిగా మారిపోతావు అని నవ్వి హెచ్చరించేది.

సిక్స్తుఫారం పరీక్షలయినంత వరకు ఆ చెలిమి కొనసాగింది. అనూరాధకు పదహారు, పదునైదేండ్ల ప్రాయం. ఎంత అందంగా వుండేది! కొత్త అందాన్ని సంతరించుకుంది. వసంతకాలంలో విరిసే సుమబాలలా సున్నితంగా మోహనకరంగా కన్పించేది.

సమ వయస్కులం. మా స్నేహితులు నన్ను కొందరు వెక్కిరించేవారు, అనూరాధకు నాకు ఉన్న స్నేహభావాన్ని మరొక అర్థంతో వ్యాఖ్యానిస్తూ. ఆ మాటలు నా మనస్సులో మధువులు కురిపించినా పైకిమాత్రం నవ్వను అలాంటి మాటలంటే 'తంతా'నని బెదిరించేవాణ్ణి.

యౌవనాన్ని దాచుకుంటున్న ఆమె సౌందర్యం, చిలిపిగ నవ్వే ఆమె సొగసుల హృదయం నా మనస్సులో ఆరాధనా భావాన్ని కల్గించింది. చేరువలో వుంటే మాటలు రావు నాకు. కాని ఆమె మాట్లాడుతుంటే ఇంపుగా వినేవాణ్ణి. దూరంగా ఉన్నప్పుడు గులాబి ముకుళదళాలవంటి ఆమె అధర ద్వయాన్ని చుంబించి మధువు త్రాగాలని పిచ్చిగా భావించేవాణ్ణి.

పాదాలకు పూసిన గోరింటాకు ఎరుపు పరికిణీ అంచులు జీరాడుతుంటే స్వర్గంనుంచి దిగి వచ్చే అప్సరోభామినిలా సొగసులు కురిపిస్తూ సిరియేటి జాలులా మా ఇంట్లోకి వస్తుంటే విస్ఫారిత నయనాలతో నీలిమేఘాలను దాచుకున్న ఆమె కన్నుల వంక చూసినపుడు ఆమె పెట్టుకున్న సిగ్గుపడి శశాంకబింబం లాంటి ఆమె మోమును ఇంకాక వాల్చుకొని ప్రక్క చూపులు చూస్తున్నప్పుడు, ఏదో తెలియని ఆవేశం, ఉరుకెత్తిన రక్తం ఉరకా

కాదా మూర్తి! నాస్నేహితురాలు, నా ప్రాణానికి ప్రాణమని భావించిన అనూరాధ జీవిత నందనోద్యాన వనంలో విహరిస్తుంటే నాకానందంగాఉండదా మరి?

ప్రత్యూష కాలంలో చివురుటాకుపై వున్న మంచు బిందువు సూర్యకిరణ ప్రసారానికి లోనయి ఎలా వజ్రతుల్యంగా భాసిస్తుందో అట్లే నా హృదయ పత్రంపై వజ్రంగా భాసిస్తుంది.

నిజానికోసం ఎదురు చూస్తున్న నీశిఖరాన్ని నిరాశ పరచకు.'

ఆ ఉత్తరాన్ని చదివినతర్వాత మూర్తికి శిఖరం పై కోపం వచ్చింది. అంతగా మనస్సులోనే ఉంచుకొని బాధపడుతూ ఉండటం ఎందుకు? ఇంత ప్రేమ భావాన్ని. అనూరాధ అంత సన్నిహితంగా మాట్లాడుతున్నా దాచుకో వలసిన అవసరం ఏమిటి?

మూర్తికి అటువంటి విధానాలు నచ్చవు. ప్రేమ విషయంలో దాగుడుమూతలాడితే కష్టేది వరా జయమే. ఒక స్త్రీని ప్రేమిస్తూ ఆరాధనా భావంతో గౌరవిస్తూ మిగిలిన ఎన్నో ముఖ్య విషయాలను పట్టించుకోని వాడంటే మూర్తికి గౌరవ భావం లేదు.

వ్యక్తి పతనానికి, సౌభాగ్యానికి స్త్రీయే ఎంతో కారణం. అయినా అతనెప్పుడూ ఆడవారి గుణగణాలను అంతగా పట్టించుకోడు.

ఆనాడు. శిఖరానికి వెత్తగా మందలిస్తూ ఉత్తరం వ్రాశాడు. అనూరాధతో కలిసి మరొక సారి మాట్లాడి వివాహానికి ఇష్టమైతే వెంటనే చేసుకోమని.

రమణ మూర్తి ఎం. ఏ ప్యాసయి ఒకకాలేజిలో ఉద్యోగంలో చేరిన కొన్నాళ్ళకు శిఖరం నుంచి మరొక ఉత్తరం వచ్చింది. పూర్తిగా చదివిన తర్వాత చేదిన వర్లింది. శిఖరం వ్రాసిన మాటలు వినాస్తుంటే.

మూర్తికి అలలుగా స్మృతులు కదిలినయి.

'ఇన్నాళ్ళు ఏదైతే కాకూడదని భావించానో అది ఆనాడు జరిగి పోయింది. నీసలహా ప్రకారమే మరొక సారి అనూరాధా వాళ్ళింటికి వెళ్ళాను. అదృష్టవశాత్తు అనూరాధా ఒక్కతే ఉంది. ఆరోజా

# చివరకుమిగిలేది...

చెప్పిన తర్వాత టిఫిను కాఫీ తెచ్చి పెట్టింది.

ఇంటివద్ద ఎంతో ఆలోచించాను ఏమేమిమాట్లాడాలో నని. 'అనూ! ఎంతోకాలంనుంచి నిన్నొక మాట అడగాలనుంది. అనుమతిస్తే, సందేహంగా చూస్తూ అడిగాను.

ఆమె నవ్వింది. ముత్యాలు రాల్చి నాముందు పోసింది. వాటిని చేతో గుప్పిళ్లతో తీసుకోటా నికి నేనస్మాణ్ణి కాదని అనాడే తెలిసింది.

నాదగ్గర దాపరికాలు కూడానా! ఇంతకాలం సన్నిహితం చేసుకోలేదన్న మాట. హైస్కూలులో చదివేప్పుడు కూడా ఒక ఇంటి బిడ్డలుగా తిరిగాము కదా! ఏదైనా అడగాలంటే అనుమతి కావాలా. నన్నొక పెద్ద ఆఫీసరును చేసి నీవొక చిన్న గుమాస్తాగా మారిపోతున్నావు.'

కొంతసేపు మాటరాలేదు. ఆమె నామనస్సులోనికి చిలిపిగా చూస్తూ కూర్చుంది. ఆ తడోరవళికి నా కన్నుల శక్తి చాలదు. గుండెల్లో రైళ్ళు దాకెట్లు పరుగెత్తినవి. అయినా సర్దుకొని.

'మా అమ్మ నాన్నలు నాకు పెండ్లి చేయాలని ఆలోచిస్తున్నారు. మానానమ్మ పోరు పెడుతుంది. నా పెండ్లి చూడాలని. నీవే మాయింటికి కోడలుగా రావాలని ..' నా అభిమతం ఇంక చెప్పలేను. ఆమె సమాధానం కోసం ఆతృతగా చూశాను.

ఇమ్మ ఎపం ఒకటి విసరి! 'ఏమిటి బావా! ఇంత తెలివి తక్కువగా మాట్లాడు తావని నేనను కోలేదు. నీకా అభిప్రాయం ఎలా కలిగిందో నాకర్థం కావటం లేదు. ఒకే ఇంట్లో పెరిగిన బిడ్డలుగా మసలిన మనం, అంతకంటే మిన్నగా స్నేహం చేసిన మనం ఆ వూహలో ఉండటం బాగులేదు. నాకాభావం ఎప్పుడూ లేదు. వయస్సులో నాకంటే ఒకనెల చిన్న అయినా చెప్పావు. నీవిలా ఎలా ఆలోచించావు. అటువంటి భావాల్ని మనస్సులో నుంచి తొలగించుకో. నిన్ను ప్రార్థిస్తాను. సన్నిహితం చేసుకొని స్నేహభావంతోనే ఉండు' అంది

నామెడచుట్టూ పట్టిన ప్రేమ తొడుగువదిలింది

ఆమె మాటలకు. హృదయం తీవ్ర స్పందనకు గురయింది. భరించరాని ఉద్వేగానికి లోనయ్యాను ఆక్షణం. కాని ఓడిపోయానుకదా. నాముందు ఆమె ఆత్మనిగ్రహశక్తి, మానసిక పటిష్ఠత, సౌశీల్యత, నిర్మలత్వం ఒక్కసారిగా కలిసి వచ్చినట్లనిపించింది.

మెరుపు లాంటి ఆమెను పట్టుకొని నాస్వంతం చేసుకోవాలని ఆశించిన నేను కాలిన చేతులతో గాయపడిన మనస్సుతో బయటపడటం జరిగింది.

"సారీ అనూరాధా. నిన్నపార్థం చేసుకున్నాను మన్నించు. కనీసం ఆ స్నేహ భావాన్నైనా మిగుల్చు' అన్నాను. దినంగా ఉన్నని నామాటలు నాకే గంభీరత తెచ్చుకోవాలను కున్నాను. కాని విఫలమయ్యాను.

తెచ్చిపెట్టుకున్న నవ్వుతో "హృదయ పూర్వకంగా నేనెక్కడున్నా నామిత్రునిగానే నిన్ను భావిస్తాను. నవ్వు అలాగే గౌరవించు' అంది.

"జీవితం అంటే కథల్లోని నవలల్లోని ప్రేమ రసంతో నింపి ఉంటుందనుకున్నావా బావా. వాస్తవికతకు దూరం లేదా' అంది.

ఈ మాటలు ఇంకెందుకు.

మానసిక విశ్రాంతికోసం దూరం పోయాను. నా ప్రాణానికి ప్రాణమని భావించిన అనూరాధకు భగవంతుడు మేలు కలుగ చేయాలనే కోరుకుంటాను. నాలాగే నాకంటే మిన్నగా ఆమెను అభిమానించి ప్రేమతో ముందువెళ్తే వాన్ని దొరకాలని నా కోరిక. చివరి కెలా జరుగుతుందోమరి.

నాకు తీయని స్మృతులుగా మిగిలేవి చిన్ననాటి సంఘటనలే. గాస్తవికతకంటె భావాలే మధురంగా కన్పిస్తాయి. నిజంలో ఎప్పుడు చేదు వుంది. మధుర స్వప్నాలే భావాలు. భరించరాని చేదును స్వీకరించటం నావంటి వానికి నరకం. అందుచేతనే అనూరాధ నామనో మందిరంలో సాక్షాత్కారంలోనే వుందని వూహించుకుంటూ పోయిగనను భరిస్తాను. నాలాంటి వారికి చివరకు మిగిలేవి జ్ఞాపకాలని.'

ఉప్పెనగా వచ్చిన ఆలోచనా సుడిగాలిని అదుపులోకి తెచ్చు కుంటున్నాడు రమణమూర్తి. శిఖరం దీనవదనం కంటిముందు స్పష్టమైన రూపంగా మెదల సాగింది మూర్తికి.


పెండ్లి చూపులకు వచ్చిన రమణమూర్తి అనూరాధ నలాగే చూస్తూ ఆలోచిస్తున్నాడంతే.

రమణమూర్తి తండ్రి అభ్యుదయవాది. చదువుకున్నవాడు. సంస్కారం వినయం చదువు అన్నీ వున్న సుగుణవతిని తన ఇంటి కోడలుగా తీసుకు రావాలని ఆరాటం ఫలించినట్లుగా నూరన్న బంధువొకాయన ఈ అనూరాధ సంబంధం బాగుంటుందని నచ్చ చెప్పితే కాలేజీలో ఉద్యోగం చేస్తున్న మూర్తిని తీసుకువచ్చి పెండ్లి చూపులకు ఏర్పాటు చేశాడు.

అమ్మాయిపేరు మిస్ అనూరాధ బియస్సీ. అని వినేసరికి ఎవరో చెంప చెళ్లున ఛెళ్ళుమని తగిలినట్లయింది మూర్తికి. ఆసాంత మస్తకం నిండిన ఆసక్తితో ఈమె ఎవరో చూడాలని ఉత్సుకతతో వచ్చాడు దారనైనా. వచ్చిన తర్వాత ఆమెను అడిగిన మొదటి ప్రశ్న అది.

'మీ పేరు.'

'అనూరాధ.'



'ఎంతవరకు చదివావు.'
'బియస్సి.'
'ఎక్కడ.'
'గుంటూరు హిందూ కాలేజీలో'
'హైస్కూలు చదువు?'
'కృష్ణవరం.'

ఒక్కొక్క జవాబు సమ్మెట పోటులా తగిలింది మూర్తికి. భయంకరంగా నిర్మలాకాశం గర్జించి నట్లయింది.

నిర్వణ్ణుడయ్యాడు మూర్తి. అయినా పైకి కన్పించనీయక నా స్నేహితుడొకడు అక్కడే చదివా డన్నాడు. పేరు రాజశేఖరం. మీకేమైనా తెలుసా. జవాబో ప్రతి స్పందన ఎలా ఉంటుందోనని ఆత్రంగా చూశాడు.

మెరుపులాగా చూసింది తలెత్తి. కాంతివంతమైన ఆమె కన్నులు మరింత విస్ఫారితం చేసి. 'అవును తెలుసు. మీకూ తెలుసా' అంది.

షాక్ తగిలినట్లు బాధ పడ్డాడు. రాజశేఖరం విషయం ఎందుకు ఎత్తానా అని మథన పడ్డాడు. ఆమె మాటలో 'మీకు అంతా తెలుసా. అతనేమైనా తన విషయం మీకేమైనా చెప్పాడా' అని అడిగి నట్లుంది.

సర్దుకొని "కాలేజీలో పరిచయస్తుడు. స్నేహితుంతో మాట కలిపినపుడు మా హైస్కూలు చదువులు చెబుతూ చెప్పుకుంటుంటే అతను మీరు చెప్పిన స్కూల్లోనే చదివానన్నట్లు జ్ఞాపకం ఉంటే అడిగాను." సమర్థించుకో జూశాడు.

ఆమె ఏమీ మాట్లాడలేదు.

పెండ్లి చూపులకు తనెందుకు రావాలి. వచ్చినా ఈ అనూరాధ శేఖరం ప్రతియుని ఒక్కరే ఎందుకు కావాలి. గతం దృష్టికి రావటంతోనే మానసికంగా తీవ్రమైన ఒత్తిడికి లోను కావటం జరుగు తుంది మూర్తికి. శేఖరం ప్రేమించి ఆరాధించిన ఈ అనూరాధ తన జీవితంలో భాగం పంచు కోవటానికి సిద్ధంగా ఉందిప్పుడు. ఏం చెయ్యాలి? శేఖరం ఈ విషయం తెలిసి ప్రాణమిత్రత్వాన్ని వదలు కొని మరొకసారి తనకు ముఖం చూపించడు. తన జీవితమే తానయినవ్యక్తి అని భావించిన అనూరాధ తన జీవితంలో భాగస్వామిగా మారితే శేఖరం ఎలా భరిస్తాడు. అసలు తన ప్రేమ గాథను శేఖరం తనకెందుకు చెప్పాలి. ప్రేమరహస్యాలు ఎవరికి వారు అనుభవించి ఆనందించేవేగాని ఇతరులకు చెప్పటం శ్రేయస్కరం కాదని అతనెందుకు ఆలోచించలేదు. ఈ పరిస్థితులలో మరొకరైతే ఏం చేయగల్గుతారు??

తల తిరిగింది రమణమూర్తికి. అయినా శేఖరాన్ని మరొకవిధంగా ప్రశ్నించి అతని అభిప్రాయాన్ని కనుక్కోవటం మంచిది. అతను ఆరాధించిన ప్రేమకుసుమం తన దోసిటికి తగిలింది.

తండ్రితో అన్నాడు 'కొద్దిరోజులు ఆలోచించు కుని తన నిర్ణయం తెలియ పరుస్తానని. తన తండ్రికీ ఇష్టమయింది. తల్లికి అభిమతమే. తనకూ ఇష్టమైనట్లు మనస్సు చెప్తుతుంది. సన్నగా అంతరంగంలోని ఏ పొరలోనుంచి ప్రశ్నిస్తుంది. ఏమని—ఏదో మరి అర్థంకాని బాధ పెట్టుంది. అదే అదేమిటో....?




కే. టి. కృష్ణమూర్తి ఆచార్యరిగారి

"మేల్ మాయిల్ మందు"

నల్లరంగు, యెర్రరంగు పొడలు, దద్దుర్లు, గజ్జి, మరియు చెడ్డనీరు వ్యాపించినందున ఏర్పడు వినుకు పుట్టించు రణములు మొదలగు

దీర్ఘకాల చర్మరోగములకు ఉత్తమ నివారిణి

వివరములకు

పెద్ద డాక్టర్ కే. టి. కృష్ణమూర్తి ఆచార్యరి & సన్సు

5/22, మేల్‌మాయిల్, (P. O.) N. A. Dt.



ముఖ్య ప్రకటన

మా మహారాజా బీడీలకు 25 జనవరి 1967 తేదినుండి

ఈ క్రింది నమూనా "రింగ్ లేబిల్సు" అతికించడం మానివేయబడినదని తేదీ 7-2-67, 9-2-67, 11-2-67, ఆంధ్రపత్రికయందు ప్రకటించబడిన విషయము ప్రజలకు విదితమే యాడమైనది.

T.M T.M

అది మొదలు మేము మా మహారాజా బీడీలను, పై రింగ్ లేబిల్సు లేకుండానే సప్లయి చేసియున్నాము.

ఇప్పుడు మరల రింగ్ లేబిల్సు అతికించడము ప్రవేశ పెట్టినామనియు, తేదీ 20-2-67 నుండి విడుదల చేయబోవు మా మహారాజా బీడీల సప్లయితో ప్రతి మహారాజా బీడీ కి రింగ్ లేబిల్సు అతికించి యుండగలవనియు, మా క్రమమైన టోకు మరియు చిల్లర వ్యాపారస్థులకు, మహారాజా బీడీ నుపయోగించు ప్రజలకు సంతోష పూర్వకముగా తెలియజేయడమైనది.

కాబట్టి ప్రజలు మహారాజా బీడీలు కొనుటకు ముందు పై ప్రఖ్యాతి రింగ్ లేబిల్ గమనించ గోరడమైనది.

—: జారీ చేసినవారు :—

టి. ఎం. హాజీ అబ్దుల్ రహీమ్ సాహెబ్ & సన్స్

మహారాజా బీడీ ఫ్యాక్టరీ

హెడ్. ఆ:—రాణిపేట (ఎన్. ఎ.) సేల్సుడిపో: బళ్ళారి (మైసూరు స్టేట్)